జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 27 ఆగస్టు 2026 పేజీలు:08



## ప్రపంచ మానవాళికి ఆదర్శం మొహమ్మద్ ప్రవక్త

- మిలాద్ ఉన్ -నబీ ప్రవక్త జన్మదిన సందర్భంగా భువనగిరి లో భారీ ర్యాలీ- నారే తక్ బీర్ అల్లాహుఅక్బర్ - నినాదాలతో మార్మోగిన
- భువనగిరి పట్టణం- మిలాద్ వేడుకల్లో పాల్గొన్న ఎంజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ ప్రముఖ అడ్వకెట్ రహీం

2



# సాగునీరు ఇవ్వలేక సాకులు చెప్తున్నారు...

## - ఒంటెద్దు నరసింహారెడ్డి

**నేరేడుచర్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగర్ ఎడమ కాలువ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల పట్టణంలో ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఒంటెద్దు నరసింహారెడ్డి.....

మిగతా 2 లో

# పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

## పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన - ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):**

పేదల ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తూ,సొంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ సాకారం చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మిర్యాలగూడ, దామరచర్ల మండలాలలోని ఐలాపురం, రాళ్ల వాగు తండా గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు .



మిగతా 2 లో




# సాగునీరు ఇవ్వలేక సాకులు చెప్తున్నారు... ఒంటెద్దు నరసింహారెడ్డి

మొదటిపేజీ తరువాయి

## ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు నీరు అందించాలని బీఆర్ఎస్ ధర్నా చేస్తుంది..

సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలని డిమాండ్. రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి అవసరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో సాగర్ ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. . రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు విమర్శించారు.. గతంలో సాగర్ నీటి గరిష్ట స్థాయిలో ఉన్న రైతుల అవసరం కోసం సాగునీటికై నీటిని విడుదల చేసి చెరువులని నింపిన ఘనత అప్పటి సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు.. నేడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తూ కనీసం పోతిరెడ్డిపాడు నుండి భారీగా నీళ్లు తరలిపోతుంటే కనీసం ఆ నీటిని అడ్డుకోవడం కూడా చేతగాని పరిస్థితుల్లో ఉందని అన్నారు.. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అన్ని విధాలుగా అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ తెచ్చిన కరువును ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.. ఎగువ నుంచి వరద వస్తున్నా కానీ కనీసం రైతుల అవసరం కోసం సాగునీటిని విడుదల చేయకపోవడం వెనక కుట్ర దాగుందని ఆరోపించారు..ఈ ధర్నాలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..

# ప్రపంచ మానవాళికి ఆదర్శం మొహమ్మద్ ప్రవక్త

మొదటిపేజీ తరువాయి

**భువనగిరి,ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి)**





ప్రపంచ,శాంతి దూత మొహమ్మద్,ప్రవక్త హజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు,అలైహివ సల్లం జయంతి మిలాద్ ఉన్ నబీ సందర్భంగా భువనగిరి పట్టణం లో ముస్లిం మైనారిటీ,యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ జలీల్ పూర మసీద్ నుండి ప్రారంభం అయ్యి సమద్ చౌరస్తా, గాంధీనగర్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా ప్రిన్స్ చౌరస్తా,జగదేవపూర్ చౌరస్తా హైదరాబాద్ మీదుగా జలీల్ పూర చేరుకుంది..ప్రవక్త ర్యాలీ లో చిన్న పెద్ద తేడా లేకుండ అందరు ఇస్లామిక్ జెండాలను చేత పట్టుకొని నారే తక్ బీర్ అల్లాహు అక్బర్ సర్కార్ కీ ఆమద్ మర్హబా అంటూ నినాదాలు చేసుకుంటూ సంతోషం గా ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ కొంతమంది ప్రముఖులు మాట్లాడుతూ ప్రపంచ మంతటికి ఇస్లాం వ్యాప్తింప చేసిన మొహమ్మద్ ప్రవక్త గొప్ప మహనీయుడని అలాంటి గొప్ప ప్రవక్త ప్రపంచం లో ఎవ్వరు లేరని అన్నారు. అదే విధంగా శాంతి దూత ప్రపంచ,మానవాళికి ఆదర్శం మొహమ్మద్ ప్రవక్త అని అన్నారు.ప్రపంచానికి పీస్ శాంతి సందేశం అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ప్రతి ఒక్కరు మొహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో పయనించాలని ఆయన ఆచరించిన జీవితాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.అలాగే ఇస్లాం సందేశాన్ని ప్రపంచ మానవాళికి అందించడం కొరకు తన కుటుంబాన్నే బలిదానం ఇచ్చిన మొహమ్మద్ ప్రవక్త వేడుకలు పట్టణం లో అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు.ప్రవక్త జన్మదిన వేడుకల్లో మున్సిపాలిటీ చైర్మన్ తంగెల్లపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రముఖ అడ్వకేట్ ఎం ఏ రహీం బి ఆర్ ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి కుల మతాలకు అతీతంగా రాజకీయ పార్టీ ల నాయకులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..ర్యాలీ అనంతరం మసీద్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

# పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన పేదల కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు గౌరవ ప్రదమైన ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో వారి కళ్ళలో ఆనందం వర్ణనాతీతం అన్నారు. ఈ సందర్భాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజక వర్గంలో మీరు గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముదిరాజ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గా బంటు సైదులు నియామకం

## - బిసి, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో సన్మానం



**మిర్యాలగూడ, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా కన్వీనర్ గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన బంటు సైదులు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నీలకంఠం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ లు నియామక పత్రం అందజేశారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ముదిరాజ్, బీసీ సంఘం నేతలు సైదులును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా అనేక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వార్తల రూపంలో అందిస్తున్న సీనియర్ విలేఖరి సైదులను జిల్లా కన్వీనర్ గా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నీలకంఠం ముదిరాజ్,బోయిని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ మరియు సూర్యపేట జిల్లాల్లో ముదిరాజ్ జర్నలిస్టులను ఏకం చేసి, రెండు జిల్లాలకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు, మిర్యాలగూడ బిజెపి వన్ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి ముదిరాజ్, బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి కొంగరి వెంకటరమణ, బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి మూలరాజి రెడ్డి , బిజెపి వన్ టౌన్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొట్టు సోములు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టు నక్క శ్రీను, బీసీ సంఘం మిర్యాలగూడ పట్టణ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

---

# నార్కట్పల్లి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్) మండల అధ్యక్షులుగా సిరిపంగి రామలింగం నియామకం

**నార్కట్ పల్లి, ఆగష్టు 26( ప్రజా జ్యోతి ):**

25 08 2026 రోజున నల్లగొండలోని పిఆర్టియు భవన్ లో నల్లగొండ ఎంఆర్పిఎస్ జిల్లా సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పాల్గొని ఆ సంఘం జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంసిరిపంగి రామలింగం ను నార్కట్ పల్లి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నార్కట్ పల్లి మండల అధ్యక్షులు సిరిపంగి రామలింగం మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ మాదిగ , జిల్లా అధికార ప్రతినిధి చింత సైదులు, జిల్లా ఇంచార్జ్ రామాంజి సైదులు మాదిగకు ప్రత్యేక సామాజిక ఉద్యమ నమస్కారాలు నేను ఇప్పటినుండి మండలంలో ప్రతి మాదిగ బిడ్డకు ఏ అవసరం పడిన ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మాదిగ జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తానని ఎక్కడ జాతి ప్రయోజనాల కోసం ఈసం ఎత్తైన రాజీ పడనని భవిష్యత్తులో మేడి పాపన్న ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయం కట్టుబడి మాదిగ జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. సిపంగి రామలింగం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.



---

# రేవంత్ ప్రభుత్వ వైఫల్యం..

## ఏపీకి తెలంగాణ నీళ్ల తరలింపుపై

## - మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆగ్రహం

**దేవరకొండ, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) :**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కే ఆర్ యం బి అనుమతి లేకుండానే నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ నీటిని అక్రమంగా తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రం తెలంగాణ జలాలను తరలిస్తూ దోపిడీకి పాల్పడుతుంటే రేవంత్ ప్రభుత్వం నిద్రపోతోందని విమర్శించారు. నీళ్ల విషయంలో తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రయోజనాలను, తెలంగాణ నీటి



హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రమట్టు వదిలి, తక్షణమే మేల్కొని ఏపీకి జరుగుతున్న అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలని, తెలంగాణ జల హక్కులను కాపాడాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.

---

# ఘనంగా మదర్ థెరీసా జయంతి

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్

## - శఫీఖ్ అహ్మద్

**భువనగిరి ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి)**

మదర్ థెరీసా జయంతి సందర్భంగా ఆమె చూపిన ప్రేమ, కరుణ,సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మానసిక వికలాంగుల ఆశ్రమంలో భువనగిరి మున్సిపాలిటీ 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం శఫీఖ్ అహ్మద్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆశ్రమంలోని మానసిక, వికలాంగులకు మరియు వారికి నిరంతరం సేవలందిస్తున్న సిబ్బందికి బ్రెడ్ మరియు అరటి పండ్లను అందజేసి,వారితో కొంత సమయం ఆత్మీయంగా గడిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ప్రేమ, ఆప్యాయత మరియు మానవ త్వంతో అండగా నిలవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.“సేవ చేయడానికి పెద్ద అవకాశం అవసరం లేదుడ ఒక చిన్న సహాయం కూడా ఒకరి ముఖంలో చిరునవ్వును తీసుకురాగలదు.”అనే భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మదర్ థెరీసా సేవా స్ఫూర్తి మనకు ఎల్లప్పుడూ ఆదర్శం. ఆమె చూపిన మార్గంలో మానవత్వాన్ని చాటుతూ, సమాజంలోని అవసరంలో ఉన్నవారికి మన వంతు సహాయాన్ని అందించడం మనందరి బాధ్యత.ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజర్ గారు, 31వ వార్డు సభ్యులు భానోత్ సంతోష్, అఖీబ్, భానోత్ జ్యోతి, భానోత్ అనుషా, భానోత్ సంజీవ్ మరియు భానోత్ భార్గో తదితరులు పాల్గొన్నారు.





# బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల మల్లేష్ యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**

బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూర్(ఎస్) గ్రామానికి చెందిన ఉప్పుల మల్లేష్ యాదవ్‌ను నియమించారు.ఈ మేరకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉప్పుల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బీసీ యువజన సంఘం కమిటీలను ఏర్పాటు చేసి,బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.బీసీ ఉద్యమ రథసారథి,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య,బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ నాయకత్వంలో బీసీల హక్కుల సాధన కోసం పనిచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారికి ఉప్పుల మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి

**నిడమనూరు,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి):**

తపస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో బుధవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నిడమనూరు పీఎం మోడల్ స్కూల్‌లో అర్థశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి కి ప్రతిష్ఠాత్మకమైన డిస్ట్రిక్ట్ బెస్ట్ టీచర్ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి చేతుల మీదుగా, తపస్ జిల్లా, రాష్ట్ర బాధ్యులు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రముఖ కాలమిస్టు , రాజకీయ విశ్లేషకులు భాస్కర్ యోగి సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, బోధనా రంగంలో అంకితభావంతో, బాధ్యతాయుతంగా సేవలందించినందుకు గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నిడమనూరు పీఎం మోడల్ స్కూల్‌కు చెందిన అవార్డు గ్రహీత గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ అవార్డు లభించడం పాఠశాలకు, నిడమనూరు ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ బురుగు నిర్మల, సహ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.




# దొరకుంట వద్ద ఘోర బస్సు ప్రమాదం. ఆరుగురు మృతి

## - నలుగురి పరిస్థితి విషమం- మరో 11 మందికి తీవ్ర గాయాలు

## - ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**

కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా,మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది.మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు.మృతుల్లో ఐదుగురు మహిళలు,ఒక పురుషుడు ఉన్నారు.హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ఫ్రెష్ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కే.నరసింహ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.స్థానికులు,పోలీసు,రెవెన్యూ అధికారులను అడిగి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కోదాడ ఆసుపత్రికి తరలించగా,తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.ప్రయాణికులు,వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సంఘటనా స్థలంలో స్థానిక పోలీసు అధికారులు, రెవెన్యూ, వైద్య సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# అధ్వాన్న స్థితిలో.... ఆర్టీసీ బస్టాండ్...,,!

## - కంపు కొడుతున్న టాయిలెట్లు.. అపరిశుభ్రమైన మంచినీరు

## - అధికారుల నిర్లక్ష్యంపై ఉద్యమిస్తామంటున్న విద్యార్థి సంఘాలు

**మిర్యాలగూడ, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):**

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణా నికి తలమాణికంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ అధ్వాన్న స్థితిలో కొనసాగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు కన్నెర్ర చేస్తున్నారు. బుధవారం అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశీ ఆధ్వర్యంలో బస్టాండ్ లోని అధ్వాన్న పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు చూపులేని ఆర్టీసీ అధికారులు తాగునీటి కోసం ఏర్పాటుచేసిన నీళ్ల ట్యాంకును శుభ్రపరిచేందుకు వీలు లేకుండా ఏర్పాటు చేశారని, కనీసం ట్యాంక్ పై మూత లేకపోవడంతో అందులో క్రిమి కీటకాలు ఎన్ని పడుంటాయో అని అనుమానం వ్యక్తం చేశారు. వాటిని తాగునీటి నల్లాలకు అనుసంధానం చేయడంతో బస్టాండులో వేలాదిగా తిరిగే ప్రయాణికులు మంచినీటి కోసం వాటిని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచితంగా నిర్వహించాల్సిన మరుగుదొడ్ల వద్ద కూడా ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తూ, శుభ్రం చేసే పరిస్థితి లేకపోవడం, ముఖ్యంగా పురుషుల మూత్ర విసర్జనశాలలో చేతులు కడుక్కునేందుకు కూడా నీటిని ఏర్పాటు చేయకపోవడంతో కంపు కొడుతున్నాయని వాపోయారు. ఆర్టీసీ ప్రాంగణమంతా శుభ్రం చేసే పరిస్థితి లేకపోవడం, మురుగునీరుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో బస్టాండ్ ఆవరణ అంతా కంపు కొడుతుందని అన్నారు. ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందన్నారు. మరోవైపు ఎప్పుడో 1970 వ దశకంలో ఏర్పాటు చేసిన బిల్డింగు బీటలు వారి పెచ్చులు ఊడి ప్రయాణికులపై





పడుతున్నాయని, దీంతో ప్రయాణికులు గాయాల పాలు కావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి కనీస సౌకర్యాలను మెరుగుపరచకపోతే విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీరు విడుదల చేయాలి

**హుజూర్‌నగర్ ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి)**

సాగర్ ఎడమ కాలువకు వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని అడ్డరోడ్డు వద్ద రైతు ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ






సాగర్‌లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ రైతుల అవసరాలకు సాగునీరు విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సాగర్ ఆయకట్టుకు తక్షణమే సాగు, తాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మాజీ జెడ్పీటీసీ డా.కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ గతంలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ రైతుల పంటలను కాపాడేందుకు సాగర్ నీటిని విడుదల చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్ మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాగునీరు ఇవ్వలేక సాకులు చెప్తున్నారు ఒంటెద్దు నరసింహారెడ్డి

**రేడుచర్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):**

నేరేడుచర్ల మండల కేంద్రాల్లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగర్ ఎడమ కాలువ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల పట్టణంలో ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఒంటెద్దు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి అవసరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో సాగర్ ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. . రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు విమర్శించారు.. గతంలో సాగర్ నీటి గరిష్ట స్థాయిలో ఉన్న రైతుల అవసరం కోసం సాగునీటికై నీటిని విడుదల చేసి చెరువులని నింపిన ఘనత అప్పటి సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు.. నేడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తూ కనీసం పోతిరెడ్డిపాడు నుండి భారీగా నీళ్లు తరలిపోతుంటే కనీసం ఆ నీటిని అడ్డుకోవడం కూడా చేతగాని పరిస్థితుల్లో ఉందని అన్నారు.. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అన్ని విధాలుగా అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ తెచ్చిన కరువును ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.. ఎగువ నుంచి వరద వస్తున్నా కానీ కనీసం రైతుల అవసరం కోసం సాగునీటిని విడుదల చేయకపోవడం వెనక కుట్ర దాగుందని ఆరోపించారు..ఈ ధర్నాలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..

## ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తే కఠినమైన చర్యలు

**హాలియా,ఆగస్టు26(ప్రజా జ్యోతి)**

రాఖీ పౌర్ణమి పండుగ వేళ హాలియా పట్టణంలోని ప్రధాన రహదారులపై రాఖీ స్టాళ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని హాలియా ఎస్.ఐ బండి.సాయి ప్రశాంత్ తెలిపారు.బుధవారం పట్టణంలో పండుగ వేళ ట్రాఫిక్ నిలిచిపోయే ప్రాంతాలలో స్వయంగా రంగంలోకి దిగి రాకపోకలను క్రమబద్దీకరించారు.ఈ క్రమంలో రహదారులపై ఏర్పాటుచేసిన రాఖీ స్టాళ్ల ఏర్పాటు చేసిన వ్యాపారస్తులకు సూచనలు చేశారు.ఎటువంటి స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు లేవని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిబంధనలను




ఉల్లంఘించి ప్రధాన రహదారిపై స్టాళ్లను ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి మెయిన్ రోడ్డుపై స్టాళ్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలో ప్రజా రక్షణ,రోడ్డు రవాణా క్రమబద్ధీకరణ పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలుపుతూ, ఈ నిర్ణయానికి వ్యాపారులు, పట్టణ ప్రజలు సహకరించాలని ఎస్ ఐ సాయి ప్రశాంత్ కోరారు.

ప్రజాజ్యోతి

గురువారం 27 ఆగస్టు 2026

# నిబంధనలు పాటిస్తేనే.. ప్రయాణం సురక్షితం

## - శ్రీని ఫార్మాలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

## - ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్

**చౌటుప్పల్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) :**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ పిలుపునిచ్చారు. లింగోజిగూడెం సమీపంలోనీ శ్రీని ఫార్మా కంపెనీలో బుధవారం ఉద్యోగులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రయాణాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాల మీదికి తెస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం మానుకోవాలని సూచించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి కుటుంబాలకు భరోసాగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై ఆంజనేయులు,కంపెనీ యాజమాన్య ప్రతినిధులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సాగునీటి కోసం బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ

**గరిడేపల్లి,ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**

నాగార్జునసాగర్ జలాలను సాగు,తాగునీటి అవసరాలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలో బుధవారం నిర్వహించిన రైతు మహాధర్నాకు గరిడేపల్లి మండల బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీగా తరలివెళ్లారు.రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నాగార్జునసాగర్ జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రైతుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామ ని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ బైక్ ర్యాలీలో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్,మాశెట్టి శ్రీహరి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ,మాజీ వైస్ ఎంపీ పీ వెంకటరమణారెడ్డి,మాజీ పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, కర్నాటి నాగిరెడ్డి,కీత రామారావు,పెండెం వీరయ్యగౌడ్ గాలి రామకృష్ణ,ధనయ్యగౌడ్, ఆనంద్ పోలేపల్లి తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు బచ్చలకూరి శ్రీను,బొలిశెట్టి సుధీర్,బొల్లెపల్లి రామనాథం, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి... మిఠాయిలు పంచిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):**

మిలాద్ -ఉన్ -నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంపిణీ చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). పట్టణంలోని ఇస్లాం





పురం, 47 వ, వార్డు లో ముస్లిం సోదరుల నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఆయన పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి శాంతి, ప్రేమ,కరుణ, సోదర భావం, ఐక్యత వంటి గొప్ప విలువలను అందించాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని మతాలు వర్గాల ప్రజలు సోదర భావంతో పరస్పరం గౌరవంతో కలిసిమెలిసి జీవించేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, కౌన్సిలర్ జావీద్, ముస్లిం మత పెద్దలు, నాయకులు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా,ఆగస్టు26(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో లింగా కార్ శిరీష- శంకర్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.హాలియా పట్టణంలో పూరి గుడిసెలు లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,కౌన్సిలర్లు బొంగరాల ఏసురాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,యడవల్లి రంజిత్, పోలే మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

## - గ్రామ మరియు వార్డు సభల నిర్వహణ

## తహసీల్దార్ సేకూరి జగన్



**భువనగిరి,ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మరియు యాదాద్రి,భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గ్రామ సభలు మరియు వార్డు సభలను 27.08.2026న నిర్వహిం చడానికి నిర్ణయించడ మైందనని భువనగిరి మండల తహసీల్దార్ సేకూరి జగన్ కోరారు. ఈ నేపథ్యంలో,భువనగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు వార్డు కార్యాలయాలలో ఈ సభలు జరగనున్నాయి. ఎన్నికల ప్రక్రియలో భాగ స్వామ్యం కోసం సభలు జరిగే ప్రదేశాలు మరియు సమయాలను తెలియజే యడమైనది. ఈ సమావేశాల్లో ఏ ఎస్ డి జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలను చదివి వినిపించడం మరియు అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లను నమోదు చేయడం జరుగుతుంది (నో మ్యాపింగ్ )మరియు 'లాజికల్,డిస్క్రిపెన్సీ' (లాజికల్ డిస్క్రీపెన్సీ వర్గాల కిందకు వచ్చే ఓటర్ల వివరాలు మరియు వారికి సంబంధించిన నోటీసులు సంబంధిత బూత్ స్థాయి అధికారుల (బి ఎల్ ఓ ) వద్ద అందుబాటులో ఉంటాయి. కావున ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు బూత్ స్థాయి ఏజెంట్లు (బి ఎల్ ఏ )మరియు ఓటర్లు పెద్ద సంఖ్యలో,పాల్గొనాలని కోరడమైనది.కావున, సంభందితవారంధరు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా,ఈ గ్రామ సభలు మరియు వార్డు సభల వేదికలు మరియు సమయాల,గురించి విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా తహసీల్దార్ జగన్ కోరారు.

# నీళ్లు ఇవ్వలేని మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

## - పోతిరెడ్డి పాడుకు నీళ్లు తీసుకెళ్తుంటే మౌనం వహించిన ఉత్తం

## - డెడ్ స్టోరేజ్ లో కూడా పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది



**పాలక వీడు, ఆగస్టు 26(ప్రజా జ్యోతి ):**

శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ కు నీటి విడుదల కాకపోవడానికి కారణం ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడుకు నీళ్లు తరలిస్తున్న ప్రభుత్వం మౌనంగా ఉండడమే కారణమని అందుకు రైతులకు నీళ్లు ఇవ్వలేని ఆ శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. పాలకీడు మండల టిఆర్ఎస్ పార్టీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని నేరేడుచర్ల పట్టణంలో పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాంలో నీళ్లు ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా సొంత జిల్లాకు అన్యాయం చేస్తూ న్నాడని. గత జూన్ నెలలో విడుదల చేసిన సాగర్ నీటిని మొత్తాన్ని ఖమ్మం జిల్లాకు పంపించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డి దేనని విమర్శించారు. ఒకవైపు నాగార్జునసాగర్ కు గండి కొట్టే విధంగా పైన పోతిరెడ్డిపాడు నుండి ఆంధ్ర రాష్ట్రానికి పది టీఎంసీల నీటిని తీసుకెళ్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరె త్తినట్టు వ్యవహారిస్తుందని అన్నారు. నాగార్జునసాగర్ శ్రీశైలం డ్యామ్ లో తెలంగాణకు ఉన్న హక్కులను కె.ఆర్.ఎం.బికి అప్పజెప్పి తెలంగాణ రైతంగానికి నల్లగొండ, సూర్యాపేట ప్రజా కానికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఒకవైపు నీళ్లు లేక వర్షా బావ పరిస్థితులు ప్రభావంతో రైతులు గగ్గోలు పెడుతుంటే యాగాల పేరుతో కాలక్షేపం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నాడు అని ఆయన విమర్శించారు. ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేస్తామని చెప్పి కమిషన్ల కోసం పనులు ప్రారంభించినప్పటికీ సరైన పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఎనిమిది మంది కార్మికులు చనిపోయారని వారి మృతదేహాలను కూడా బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులకు మరమ్మతులు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ ఇన్ని రోజులు మరమ్మతులు చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డెడ్ స్టోరేజ్ లో కూడా తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇచ్చి నీటి ఎద్దడి లేకుండా చూడగలిగిన ఘనత కేసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ, సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేశారు..

# జీడయ్య యాదవ్ ను పరామర్శించిన డాక్టర్ ఆర్. అరుణ్ కుమార్

**దామరచర్ల, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి):**

ఇటీవల వరుస సంఘటనలతో విషాదంలో ఉన్న బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ ను బుధవారం దామరచర్ల లోని ఆయన స్వగృహంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్. కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్ కుమార్ ఇతర బీసీ నాయకులతో కలిసి వచ్చి పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన జీడయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే, ఆయన తండ్రి అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న అరుణ్ కుమార్ జీడయ్యను పరామర్శించి, ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మహేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, యాదవ సంఘం నాయకులు కానసాని సోమయ్య, నన్నే బోయిన రాజు, కుర్ర వెంకన్న, గడ్డం ముత్తయ్య, జవాజి శ్రీధర్, కాకునూరి విజయ్, షేక్ ఘని, మజీద్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి 'లిటిల్ సోల్జర్స్' ఆపన్నహస్తం

## - ఆపదలో అండగా.. వైద్య ఖర్చులకు రూ.15,200 ఆర్థిక సాయం.

**నడిగూడెం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు 'లిటిల్ సోల్జర్స్' ఫౌండేషన్ సభ్యులు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన చిగురుపాటి ఉపేందర్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులు అధికం కావడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు స్పందించారు.బుధవారం సాయంత్రం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన ఫౌండేషన్ సభ్యులు ఉపేందర్ భార్య జ్యోతిని పరామర్శించి, కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య చికిత్సకు తమ వంతు సహకారంగా రూ. 15,200 ఆర్థిక సాయం అందజేశారు.కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ సభ్యులకు ఉపేందర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక



కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.కార్యక్రమంలో సతీష్, నరేష్, అరుణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# గోల్‌తండా గ్రామశాఖ అధ్యక్షుడిగా ధరావత్ కుర్వా ఏకగ్రీవ ఎన్నిక

## -అభినందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి

**మోతె ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి):**

గోల్‌తండా గ్రామ కాంగ్రెస్ పార్టీకి నూతన కమిటీ కొలువుదీరింది. బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ధరావత్ కుర్వాను కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సమక్షంలో గ్రామ కార్యకర్తల ఆమోదంతో ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. అధ్యక్షుడిగా కుర్వాను ఎన్నుకున్న అనంతరం కీసర సంతోష్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని సంతోష్‌రెడ్డి సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులు, కార్యకర్తలకు ధరావత్ కుర్వా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ భారతి లక్పతి, ఉపసర్పంచ్ ధరావత్ నాగ, ధరావత్ దస్రు, ధరావత్ శ్రీధర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక బుకింగ్ లు ప్రారంభించాలి. కడియం కుమార్

**నాగారం ఆగస్టు 26 ప్రజా జ్యోతి.**

మన ఇసుక మన వాహనం పాలసీ ద్వారా నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం రీచ్ లో ఇసుక బుకింగ్ లు ప్రారంభించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పత్రిక ప్రకటన లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ఇసుక లేకపోవడం తో లబ్ధిదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక సమయానికి అందక ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోతున్నాయి అని అన్నారు. ప్రక్కనే ఉన్న జజిరెడ్డిగూడెం రిచ్ కు బాట లేకపోతే నాగారం మండల రిచ్ ను ఆపడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఇసుక బుకింగ్ ప్రారంభించక పోతే రాస్తారోకో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా 116వ జయంతి వేడుకలు ఘనం

**దేవరకొండ, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) :**

స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా 116వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి మరియు సభ్యులు కలిసి మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మదర్ థెరిసా మానవాళికి చేసిన సేవలను కొనియాడారు. ఆమె 1929లో భారతదేశానికి వచ్చి, కలకత్తాలోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందించారని గుర్తుచేశారు. ఆ తర్వాత 1950లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థను స్థాపించి, సుమారు 45 సంవత్సరాల పాటు నిరుపేదలు, అనాథలు, కుష్ఠురోగులు మరియు నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించారని తెలిపారు. మరణ పడకపై ఉన్న వారికి సైతం ఆమె తన సేవలతో చివరి క్షణాల్లో గౌరవప్రదమైన ముగింపునిచ్చారని పేర్కొన్నారు.సమాజానికి ఆమె చేసిన నిరంతర సేవలను గుర్తిస్తూ 1979లో నోబెల్ శాంతి పురస్కారం, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించాయని వివరించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా ఆడపిల్లలు మదర్ థెరిసా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశం కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, కరాటే మాస్టర్ గోపి, వివిఆర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వెంకటేష్, అలాగే రాజేష్, మల్లయ్య, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, రాములతో పాటు పలువురు క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచుట... తుంచుటకొరకేనా...!

## - వనమహోత్సవం పేరిట మొక్కలు నాటుడు...

## ఆపై అడ్డంగా నరికేసుడు

## - ముందు చూపు లేని వైనం... వృథాగా ప్రజాధనం




**మిర్యాలగూడ, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ):**

అధికారులు... ప్రజాప్రతినిధులు... సిబ్బందికి ముందు చూపు లేకపోవడంతో మొక్కల పెంపకం పేరిట కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది.... హరితహారం... వన మహోత్సవాల పేరిట.. ప్రభుత్వాలు రాష్ట్రమంతట విస్తారంగా మొక్కలను నాటుతున్నప్పటికీ... అవి ఏపుగా పెరిగి పెద్ద వృక్షాలుగా మారిన తర్వాత... వివిధ కారణాలతో వాటిని నిలువునా నరికి వేస్తుండటంతో.... కోట్ల రూపాయలకు ప్రజాధనం వృధాగా మారుతుంది. మొక్కలు జీవకోటికి ప్రాణాదారంగా నిలుస్తాయి. అంతేకాకుండా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతి సమతుల్యాన్ని కాపాడేందుకు ఎంతగానో దోహదపడతాయి. ప్రస్తుత తరుణంలో మానవ తప్పిదాలతో విపరీతమైన వాతావరణ కాలుష్యం నెలకొన్న పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ఉంది. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రజాధనాన్ని వినియోగించి హరితహారం, మన మహోత్సవాల పేరిట మొక్కలను పెద్ద ఎత్తున నాటుతున్నారు. ఒక్కో మొక్కకి దాదాపు 260 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లుగా సమాచారం. కానీ అనేకచోట్ల అధికారులు ప్రజాప్రతినిధులకు ముందు చూపు లేకపోవడంతో రోడ్ల వెంట విద్యుత్ తీగల కింద నే మొక్కలను నాటి తమ పని అయిపోయినట్లుగా,చేతులు దులిపేసు కుంటున్నారు.



కొంతకాలం గడిచిన తర్వాత అవి వృక్షాలుగా ఎదగడంతో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని ఓ చోట, రోడ్డు కు అడ్డుగా ఉన్నాయని మరోచోట ఇలా వివిధ కారణాలతో వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్న సంఘటనలు గోచరిస్తున్నాయి. పైగా అలా కొట్టి వేసినందుకు ఆయా శాఖల పరిధిలో తిరిగి వాటి కోసం ప్రజాధనాన్ని వెచ్చిస్తూ ఉండటం గమనార్హం. ఇప్పటికైనా మొక్కలు నాటే క్రమంలో భవిష్యత్తు రోజుల్లో వాటితో ఇబ్బంది లేకుండా నాటినట్లయితే లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా కాకుండా ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సర్వారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా వీరబోయిన పాపయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

## - భాద్యత గా పని చేస్తే గుర్తింపు లభిస్తుంది...

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి....

**మోతె ఆగస్టు 26 (ప్రజాజ్యోతి )**



కార్యకర్తలు బాధ్యత గా పని చేస్తే పార్టీలో గుర్తింపు లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సర్వరం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ ఇచ్చిన భాద్యతలను తూచ తప్పకుండా అమలు చేయాలని ఎన్నికలో పార్టీ సూచించిన వారిని గెలిపించాలని కోరారు. సర్వరం గ్రామశాఖ అధ్యక్షులు గా వీరబోయిన పాపయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల గురుకృష్ణ, వెంకన్న, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.